విలేకరులు కావలెను
మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా
స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల
వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189

TITLE Code TEL TEL12230
మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA



హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల ఆదివారం 29 సెప్టెంబర్ 2024 పేజీలు : 4 వెల : 2.00

# రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు సీఎం రేవంత్ రెడ్డి ఘన స్వాగతం



**మన వార్త** రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హైదరాబాద్ కు చేరుకున్నారు. ఒక రోజు పర్యటన నిమిత్తం శనివారం ఉదయం 11:50 గంటలకు బేగంపేట విమానాశ్రయానికి చేరుకున్న రాష్ట్రపతికి..గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్, సీఎస్, నగర మేయర్, అధికారులు, తదితరులు ఘన స్వాగతం పలికారు. ఈ పర్యటనలో భాగంగా ఆమె మేడ్చల్ జిల్లా శామీర్ పేటలోని నల్సార్ లా యూనివర్సిటీ 21వ స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. అనంతరం బొల్లారంలోని రాష్ట్రపతి నినవాసానికి చెరుకుని అక్కడ భారతీయ కళా మహెూత్సవాన్ని ప్రాభించనున్నారు. రాష్ట్రపతి పర్యటన సందర్భంగా ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది.


# నేడు రోడ్డెక్కనున్న ఎలక్ట్రికల్ బస్సులు




**మన వార్త** కరీంనగర్ - 2 డిపో నుంచి 35 ఎలక్ట్రికల్ సూపర్ లగ్జరీ బస్సులు ఆదివారం రోడ్డెక్కనున్నాయి.కరీంనగర్ -2 డిపోకు 70 ఎలక్ట్రిక్ బస్సులు ఇటీవల చేరుకున్న విషయం తెలిసిందే. ఇందులో సగం బస్సులను ఆదివారం ఉదయం 9.30 గంటలకు కరీంనగర్ లోని అంబేద్కర్ స్టేడియంలో రాష్ట్ర బీసీ సంక్షేమం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఐటీ, ఇండస్ట్రీస్ శాఖ మంత్రి శ్రీధర్ బాబు, రాష్ట్ర సివిల్ సప్లై, ఇరిగేషన్ శాఖ, జిల్లా ఇన్ చార్జీ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఆర్టీసీ ఎండీ సజ్జనార్ ప్రారంభించనున్నారు.

# మద్యం మత్తులో జోగుతున్న యువత

- విరివిగా బెల్ట్ షాపులు...
- స్వాతంత్ర్య ,గణతంత్ర దినోత్సవా రోజు కూడా మద్యం లభించును...
- (ATM) ఎని టైమ్ మందు...
- కొమ్ము కాస్తున్నది ఎవ్వరూ...
- టార్గెట్లై ప్రదనమా...



**జమ్మికుంట, సెప్టెంబర్ 28( మన వార్త ప్రతినిధి):** మద్యానికి బానిసై ఒళ్ళు ఇల్లు గుల్ల చేసుకుంటున్న మద్యం ప్రియులు.జమ్మికుంట పట్టణ, మండల వ్యాప్తంగా గల్లిగల్లి కి బెల్టు షాపులు వెలిశాయి.క్షేత్ర స్థాయిలో తనిఖీలు లేక బెల్ట్ షాపుల నిర్వాహకులకు అడ్డు అదుపు లేకుండా పోయింది.వారు చెప్పిందే రేటు ఇచ్చిందే మందు.స్వతంత్ర, గణతంత్ర దినోత్సవాలు అని తేడా లేకుండా ఎనీ టైం మద్యం అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. వీటిని ప్రోత్సహిస్తున్నది ఎవ్వరూ? యువత మద్యానికి బానిసై జీవితాలను దుర్భరం చేసుకుంటున్నారు.లక్షలు వెచ్చించి మద్యం షాపుల్లో మందు నిలువ చేయాల్సి ఉన్నా బెల్టు షాపులకు అధికంగా మద్యం వైన్ షాపుల నిర్వాహకులు సరఫరా చేస్తూ మద్యాన్ని అధికంగా విక్రయిస్తున్నారు.ఆదాయమే ముఖ్యమా ప్రాణాలు పట్టవా.బెల్టు షాపులకు అడ్డుకట్ట వేయడంలో శాఖ విఫలం.పుస్తేలమ్మి మద్యం సేవిస్తున్న మద్యం ప్రియులు. మామూళ్ల మత్తులో శాఖ అప్పులు రోగాల బారిన మందు బాబులు. బెల్టు షాపులకు అడ్డుకట్ట వేయలేరా.




# కరీంనగర్ స్మార్ట్ సిటీ పనులను

## త్వరగా పూర్తి చేయాలి : మంత్రి పొన్నం ప్రభాకర్




**మన వార్త** కరీంనగర్ స్మార్ట్ సిటీ పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. సెక్రటేరియట్‌లోని తన చాంబర్ లో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అర్బన్ డెవలప్మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిశోర్‌తో కలిసి శుక్రవారం రివ్యూ మీటింగ్ నిర్వహించారు. కరీంనగర్ స్మార్ట్ సిటీ లో మొత్తం 47 పనులు ప్రారంభించగా 25 పూర్తయ్యాయని, మరో 20 ప్రస్తుతం నడుస్తున్నాయని, మరో రెండు పనులు ప్రారంభం కాలేదని కరీంనగర్ మున్సిపల్ అధికారులు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. అంబేద్కర్ స్టేడియంలో చేపట్టిన పెండింగ్ పనులు నెలలోపు పూర్తి చేయాలని డెడ్ లైన్ విధించారు. స్మార్ట్ సిటీలో భాగంగా కరీంనగర్ లో 27 స్కూళ్లు అభివృద్ధి చేయాల్సి ఉండగా ఎన్ని పూర్తయ్యాయి.. ? మౌలిక వసతులు ఏం కల్పించారని ఆరా తీశారు. సర్కస్ గ్రౌండ్ నిర్వహణ, వస్తున్న ఆదాయం, అది నగర ప్రజలకు ఎంత వరకు ఉపయోగపడుతుందని అధికారులను ప్రశ్నించారు. ఓల్డ్ పవర్ హౌజ్ జంక్షన్ ,హెచ్ కేఆర్ జంక్షన్, సదాశివపల్లి, తెలంగాణ చౌక్ తదితర పనుల పురోగతిని ప్రొజెక్టర్ ద్వారా పరిశీలించారు. కొన్ని జంక్షన్లకు ఇష్టారీతిన అంచనా విలువ పెంచారని, వాటి వివరాలు సేకరించాలని ప్రిన్సిపల్ సెక్రటరీని ఆదేశించారు.

# హైడ్రా బాధితులంతా బీఆర్ఎస్ చెంతకు..!

# ఏం జరుగనుంది?



**మన వార్త** రెండు నెలల క్రితం ఏర్పాటైన హైడ్రా అక్రమ నిర్మాణాల పట్ల దూకుడుగా వ్యవహరిస్తోంది. ఎక్కడ అక్రమ నిర్మాణాలు ఉంటే అక్కడకు వెళ్లి వాటిని నేలమట్టం చేస్తోంది.దీంతో ఇప్పుడు హైడ్రా అంటేనే అందరికీ హడల్ పుడుతోంది. ముఖ్యంగా చెరువులు, కుంటల పరిధిలో నిర్మించిన వారు నిద్రలేని రాత్రులు గడుపుతున్నారు. ఎప్పుడు ఎవరికి హైడ్రా నుంచి నోటీసులు వస్తాయా..? ఎప్పుడు ఏ అధికారి వచ్చి ఇంటికి మార్కింగ్ చేస్తారా అన్న ఉత్కంఠతో చూస్తున్నారు. హైడ్రా దూకుడుపై కొన్ని ప్రశంసలు వస్తుంటే.. మరికొన్ని విమర్శలు సైతం వస్తున్నాయి.ఒకప్పుడు పలువురు రియల్టర్లు ఎఫ్టీఎల్, బఫర్ జోన్లలో భూములను కబ్జాలు చేసి అధికారుల నుంచి నామమాత్రంగా పర్మిషన్లు తీసుకొని ఇళ్లను నిర్మించారు. వాటిని మధ్య తరగతి కుటుంబాలు కొనుగోలు చేశాయి. తక్కువ ధరలో వస్తున్నాయని కొందరు కొనుగోలు చేయగా.. మూసీ నిర్వాసితులు ఆందోళనలు చేస్తున్నారు. తమను నిరాశ్రయులను చేయొద్దంటూ వేడుకుంటున్నారు. ఈ క్రమంలో ప్రస్తుతం ప్రతిపక్షంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ నాయకులను ఆశ్రయించారు. దాంతో హైడ్రా ఉద్యమానికి మరింత ఊపందుకోనుంది. మూసీ పరీవాహక ప్రాంతాన్ని ప్రక్షాళన చేసేందుకు ప్రభుత్వం సిద్ధపడింది. ఈ క్రమంలో అక్కడ పెద్ద పెద్ద భవంతులు నిర్మించాలని నిర్ణయానికి వచ్చింది. అలాగే.. టూరిజం హబ్ గానూ తీర్చిదిద్దాలని భావించింది. దాంతో మూసీ పరిధిలోని కట్టడాలను కూల్చివేయాలని హైడ్రాను ఆదేశించింది. ఇప్పుడు అది కాస్త తీవ్ర రచ్చకు దారితీసింది.ఇక్కడి ఆక్రమణలను తొలగించేందుకు ఇప్పటికే రెవెన్యూ అధికారులు ఇళ్లకు మార్కింగ్ చేశారు. కూల్చివేతలకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు. ఈ రోజు నుంచి కూల్చివేతలు ప్రారంభించేందుకు కూడా సిద్ధమయ్యారు. కానీ.. మూసీ నిర్వాసితులు ఆందోళనలు చేపట్టడం, అటు బీఆర్ఎస్ నేతలను కలవడంతో వెనక్కి తగ్గింది. ఇప్పటికే వారు లంగర్ హౌస్ వద్ద భారీ నిరసన ప్రదర్శన చేపట్టారు. తాజాగా తెలంగాణ భవన్‌కు వెళ్లి అక్కడ మాజీ మంత్రులు హరీశ్ రావు, సబితా ఇంద్రారెడ్డితో భేటీ అయ్యారు. తమ ఆవేదనను చెప్పుకున్నారు. పెద్ద ఎత్తున మహిళలు తరలివచ్చి కన్నీరు పెట్టారు. తమకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండానే ఇళ్లకు మార్కింగ్ చేస్తున్నారని చెప్పుకొచ్చారు. అభివృద్ధి అంటే పేదల ఇళ్లు కూల్చడమేనా అని ప్రశ్నించారు.బాధితుల ఆవేదన బీఆర్ఎస్ స్పందించారు. హరీశ్, సబితా బాధితులతో మాట్లాడారు. వారి తరఫున పోరాడేందుకు సిద్ధమని భరోసా ఇచ్చారు. మూసీలో గోదావరి నీరు పారిస్తానని చెప్పుకుంటున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. గోదావరి నీటికి బదులు పేదల రక్తం, కన్నీరు పారించే ప్రయత్నం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. రాష్ట్రంలో బుల్డోజర్ రాజ్యం నడుస్తోందని దుయ్యబట్టారు. మూసీ బాధితుల కోసం 24 గంటలూ తెలంగాణ భవన్‌లో అందుబాటులో ఉంటామని, అందరం కలిసి మూసీ నిర్వాసితులకు రక్షణ కవచంలా నిలుస్తామని హామీ ఇచ్చారు. ఈ రోజుకి హైడ్రా కూల్చివేతలను నిలిపివేసినప్పటికీ రేపటి నుంచి ఏం జరగనుందా అనే ఉత్కంఠ వాతావరణం కనిపిస్తోంది. అటు బీఆర్ఎస్ నేతలు సైతం హైడ్రా, మూసీ నిర్వాసితుల పట్ల ఎలా స్పందించారో చూడాలి మరి!

మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను
స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA

# త్వరలో చెన్నూర్‌లో 100 పడకల హాస్పిటల్

## -ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి




చెన్నూరులో త్వరలో 100 పడకల ఆసుపత్రిని మంజూరు చేయిస్తామన్నారు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి. చెన్నూర్ మండలానికి చెందిన మహాలక్ష్మి స్కీమ్ ద్వారా అర్హులైన 8700 మహిళలకు గ్యాస్ రాయితీ ధ్రువపత్రాలను పంపిణీ చేశారు ఎమ్మెల్యే వివేక్ ..ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన గత బీఆర్ఎస్ సర్కార్ హయాంలో రోడ్లు, డ్రైనేజ్ లను ఏర్పాటు చేయకపోవడంతో మున్సిపాలిటీలో వాడలు అస్తవ్యంగా మారాయన్నారు ఎమ్మెల్యే వివేక్. తాను ఎమ్మెల్యే అయిన తర్వాత ఒక్కొక్కటిగా రోడ్ల డ్రైనేజీల నిర్మాణాలను చేపడుతున్నామని తెలిపారు. మహిళల మేలు కోసమే కాంగ్రెస్ సర్కార్ పని చేస్తుందన్నారు వివేక్. గత ప్రభుత్వం ఒక లక్ష రూపాయలను 5 దఫాలుగా రుణమాఫీ చేసిందన్నారు. కాంగ్రెస్ సర్కార్ 2 లక్షలను ఒకేసారి రుణమాఫీ చేసిందన్నారు. ఒక్కో నియోజకవర్గానికి 3 వేల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయని చెప్పారు వివేక్. అర్హులైన పేదలకు త్వరలోనే ఇందిరమ్మ ఇండ్లను కేటాయిస్తామన్నారు.60 వేలకోట్ల అప్పులను పదేళ్లలో గత బీఆర్ఎస్ సర్కార్ 7 లక్షల కోట్లకు పెంచిందన్నారు ఎమ్మెల్యే వివేక్. మహిళలకు ఉచిత బస్సు పథకం విజయవంతంగా అమలు చేస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీకి 300 కోట్లు కడుతుందని చెప్పారు. త్వరలోనే అందరికీ మహాలక్ష్మి పథకం అందుతుందన్నారు. చెన్నూర్ పట్టణంలో ప్రభుత్వ ఆసుపత్రిలో స్టాఫ్ ఇవ్వాలని సీఎంను కోరామన్నారు. విశాఖ చారిటబుల్ ట్రస్టు ద్వారా నియోజకవర్గంలో చాల బోర్లు వేశామన్నారు. చెన్నూర్ లో రోడ్ల కోసం రూ.10 కోట్ల తీసుకొచ్చామన్నారు.

# నేడు సాయంత్రం వరకు కరంటు ఉండదు



**జహీరాబాద్, సెప్టెంబర్ 28 ( మన వార్త):** నేడు సెప్టెంబర్ 29 ఆదివారం జహీరాబాద్ పట్టణానికి విద్యుత్తు సరఫరా ఉండదని విద్యుత్తు పట్టణ ఎఇ నాగరాజు పత్రికా ప్రకటనలో తెలిపారు. జహీరాబాద్ 132/33 కేవి విద్యుత్తు ఉప కేంద్రంలో మరమత్తు పనులు జరుగుతున్నందున ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ఎఇ పేర్కొన్నారు. ఇట్టి విషయాన్ని దృష్టిలో పెట్టుకొని విద్యుత్తు శాఖకు ప్రజలు సహకరించాలని కోరారు.

## మెగా జాబ్ మేళాలో ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్..



**వేములవాడ, సెప్టెంబర్ 28 (మన వార్త ప్రతినిధి నందు రావు):** రుద్రంగి మండల కేంద్రంలో రెడ్డీస్ ఫంక్షన్ హాల్ లో రాజన్న సిరిసిల్ల డిస్ట్రిక్ట్ అడ్మినిస్ట్రేషన్ ఆద్వర్యంలో మెగా జాబ్ మేళా శనివారం నిర్వహించగా, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. జాబ్ మేళాకు జిల్లాతో పాటు హైదరాబాద్ వివిధ జిల్లాలకు చెందిన పలు ప్రైవేటు కంపెనీలు వచ్చాయి. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అక్కడ ఏర్పాటు చేసిన ఆయా సంస్థల స్టాల్స్ ను సందర్శించారు. ఆయా సంస్థల్లో ఎందరికి ఉపాధి అవకాశాలు కల్పిస్తారు ఉద్యోగం చేసేది ఎక్కడ, చేసే పని ఏమిటి, వేతనాలు ఎంత ఇస్తారు వసతి సౌకర్యం కల్పిస్తారా తదితర అంశాలపై ఆరా తీశారు.

# మంచి ప్రజా నాయకుణ్ణి కోల్పోవడం బాధాకరం

**–మాజీ మంత్రి చంద్రశేఖర్**



**జహీరాబాద్, సెప్టెంబర్ 28 ( మన వార్త):** పేద ప్రజలకు అందుబాటులో ఉండే ప్రజా నాయకుణ్ణి కోల్పోవడం బాధాకరమని మాజీ మంత్రి జహీరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఏ చంద్రశేఖర్ అన్నారు. జహీరాబాద్ పురపాలక సంఘం పరిధి అల్లీపూర్ మాజీ యంపిటిసి రాజెంద్ర ప్రసాద్ మరణించిన వార్త తెలుసుకున్న చంద్రశేఖర్ స్థానిక నాయకులతో కలిసి రాజేంద్ర ప్రసాద్ భౌతిక కాయాన్ని సందర్శించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా రాజేంద్ర ప్రసాద్ చేసిన ప్రజా సేవలను గుర్తు చేసుకున్నారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని నింపారు.

## పోషణ అభియాన్ ప్రోగ్రాంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న స్థానిక కౌన్సిలర్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 28( మన వార్తా ప్రతినిధి )**

కొత్తగూడెం మున్సిపాలిటీ 25 వ వార్డ్ లోని మెప్మా ఆఫీస్ లో కొత్తగూడెం పట్టణ సెక్టార్ ఆధ్వర్యంలో పోషన్ అభియాన్ ప్రోగ్రాం లో ముఖ్య అతిధి గా స్థానిక కౌన్సిలర్ సాహెర బేగం పాల్గొని ప్ర శాంగించారు. ముఖ్య%శీ%గా కిషోర బాలికల వయసు నుండి బాలింత అయ్యే వరుకు పోషకాల తో కూడిన ఆహారం తీసుకోవాలని కోరినారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో 2018 లోనే పోషణ అభియాన్ ప్రోగ్రాం ని స్టార్ట్ చేసినారు అని, అన్ని తెలిసిన అంగన్వాడీ టీచర్లు చెప్పిన విధంగా పాటిస్తే పరిపక్వత పొందిన ఆరోగ్య కరమైన సంతానం కలుగుతుంది అని అన్నారు. అనంతరం చిన్న పిల్లలకు అన్న ప్రాసన, గర్భిణీ స్త్రీ లకు శ్రీమంతం చేసి వారికి చీరాలు, గాజులు, పండ్లు పెట్టి సత్కరించారు. ఈ కార్యక్రమం లో కౌన్సిలర్ సాహెర బేగం తో పాటు 24 వార్డ్ కౌన్సిలర్ బాలిశెట్టి. సత్యభామ గారు, అంగన్వాడీ సూపర్ వైజర్ శారద గారు 25 వార్డ్ అంగన్వాడీ టీచర్లు పద్మ, శైలజ,మట్ట. రాజకుమారి, వార్డ్ %శ్రా ఎ%. రాజ కుమారి, %ాదీ% సరోజ, ఆశ వర్కర్ శుశీల, వార్డ్ ఆయాలు, సెక్టార్ అంగన్వాడీ టీచర్లు, గర్భిణీ స్త్రీ లు, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

# నాణ్యతలేని సీతారామ ప్రాజెక్ట్ వంతెన



**–నాసిరకం పరికరాలతో నాన అవస్థలు పడుతున్న ప్రజలు...**

**–వంతెనలు కట్టడంలో ఇంజనీర్లు విఫలమవుతున్నారా...**

**–నాణ్యతలేని కట్టడాలు లోపం ఎవరిది.....**

**(బూర్గంపాడు /మనవార్త, 28 సెప్టెంబర్, 24)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం నిత్యం రద్దీగా ఉండే జింకలగూడెం మరియు అంజనాపురం నేషనల్ హైవేపై నిర్మించిన సీతారామ ప్రాజెక్ట్ వంతెన నిర్మణంలో అనేక లోపాలు ఉన్నట్టు స్థానికులు గుసగుసలాడుతున్నారు. సీతారామ ప్రాజెక్టు వంతెన పట్టుమని రెండు సంవత్సరాలు గడవకముందే ప్రమాద గంటికలు మోగిస్తున్నాయి. నాణ్యత ప్రమాణాలు లేని కట్టడాలను పరిశీలించాల్సిన అధికారులు ప్రేక్షకపాత్రేన?గత ప్రభుత్వం నిర్మించిన ఏ ఒక్క వంతెన కూడా నాణ్యత ప్రమాణాలు పాటించకుండా ప్రాజెక్టులు నిర్మించినట్లు తెలుస్తోంది. వంతెనలు విఫలం అవ్వడానికి కారకులు ఎవరు? అధికారుల! ప్రభుత్వాలా! పాలకులా! ఈ పాపం ఎవరిది? ప్రజా సమస్యలు ఎవరికి పట్టవా అంటే అవుననే సమాధానాలు వినిపిస్తున్నాయి. గత ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన సీతారామ ప్రాజెక్ట్ లోపాలపుట్టగా మారింది. నామమాత్రపు నాణ్యతలేని పరికరాలతో కాసులు నింపుకున్న కాంట్రాక్టర్ ఇటీవలే కురిసిన భారీ వర్షాలకు సీతారామ ప్రాజెక్ట్ వంతెన పెచ్చులు ఊడిపోతున్నాయి వంతెనకు మధ్యలో నిర్మించిన ఇనుప రాడ్లు ఒక అడుగు మేర కృంగినట్టు కనపడుతుంది. కృంగిన రాడ్లను చూసి వాహనదారులు భయాందోళనకు గురవుతున్నారు.ఏ క్షణంలో ఏ ప్రమాదం జరుగుతుందోనని వాపోతున్నారు. సంబంధిత అధికారులు చొరవ తీసుకొని ప్రమాదం జరగక ముందే వంతెనకు కావలసిన మరమ్మత్తులు త్వరితగతిన పూర్తిచేయాలని ప్రజలు కోరుతున్నారు.

# భారత ప్రజాతంతా మహిళ అధ్యక్ష కార్యదర్శులుగా మద్దెల శ్రీలక్ష్మి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 28 (మన వార్తా ప్రతినిధి)** సుజాతనగర్ మండల అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం మండల 3వ మహాసభలో మండల అధ్యక్ష కార్యదర్శులుగా దండు సరిత మద్దెల శ్రీలక్ష్మి ఏకగ్రీ వంగా ఎన్నుకోవడం జరిగింది. 18 మందితో కమిటీ ఎన్నుకోవడం జరిగింది. మండల ప్రధాన కార్యదర్శి మద్దెల శ్రీలక్ష్మి మాట్లాడుతూ మండల కేంద్రంలో బెల్ట్ షాపులు మూసివేయాలి డ్వాక్రా రుణాలు మాఫీ చేయాలి మండల కేంద్రంలో జూనియర్ కాలేజ్ ఏర్పాటు చేయాలి. సుల్బ కాంప్లెక్స్ ఏర్పాటు చేయాలి. మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలిని ఆమె అన్నారు.లిక్కి కళ్యాణి. బాణోత్ కూమారి.బాణోత్ శారద.సోలం నాగరత్నమ్మ. వీర్ల జయమ్మ.ఈశ్వరమ్మ. నల్లగొాపు అనురాధ. కళ్యాణి.అరుణ అచ్చమ్మ. మోతి. వాంకుడోత్ లాలమ్మ ఆకునూరి పద్మ అంజమ్మ కమిటీ సభ్యులు గా ఎన్నుకోవడం జరిగింది.

## మహేందర్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన నూతన వ్యవసాయ కమిటీ సభ్యులు



**గంభీరావుపేట సెప్టెంబర్ 28 మన వార్త ప్రతినిధి**

సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కెకె మహేందర్ రెడ్డి ని గంభీరావుపేట మండల వ్యవసాయ మార్కెట్ నూతన కమిటీ నియామకులైన వారు, నామాపూర్ కెకె మహేందర్ రెడ్డి నివాసంలో పూల గచ్చం ఇచ్చి మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది, ఇ సందర్భంగా చేర్మన్ కొమిరిశెట్టి విజయ తిరుపతి, వైస్ చైర్మన్ పాతురి అంజిరెడ్డి, డైరెక్టర్లు, కొత్తపెల్లి బాల్ రెడ్డి,కల్వకుంట్ల లక్ష్మణరావు, ఎల్లరాజం, ఎడబోయిన ప్రభాకర, కోటలింగం, భూక్య విట్టల్, జంగంపల్లి గంగరాజు గౌడ్, బోన్ల సత్తయ్య, గెరుగంటి రాజనర్సు , యుండి అజామ్, ఉప్పల కృష్ణమూర్తి,వంగ రాజారాం రెడ్డి, పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ శనిగరపు శంకర్, సీనియర్ నాయకులు నర్మాల లచ్చయ్య, లకు,శాలువా కప్పి శుభాకాంక్షలు కెకె మహేందర్ రెడ్డి తెలిపారు, అలాగే కమిటీ సభ్యులు కెకె మహేందర్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఆదర్శనీయుడు భగత్ సింగ్ నవ తరానికి స్ఫూర్తి



**–ప్రదాత విప్లవీరుడు భగత్ సింగ్ విప్లవ ఉద్యమాలకు దిక్సూచి భగత్ సింగ్.భాగం**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 28( మన వార్తా ప్రతినిధి)**

నేటి యువత విద్యార్థులు భగత్ సింగ్ స్ఫూర్తితో ఉద్యమించాలివిప్లవ వీరుడు భగత్ సింగ్ ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో 117వ జయంతిబ్రిటిష్ సామ్రాజ్యాన్ని స్థానిక ఖమ్మం గురువారం నాడు గిరి ప్రసాద్ భవన్లో భగత్ సింగ్ 117 వ జయంతి వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా భాగం హేమంత్ రావు పోటు ప్రసాద్ మాట్లాడుతూ స్వాతంత్ర ఆకాంక్షను నిలువెల్లా నింపుకొని ఉద్యమం తరంగం గా ఆంగ్లేయులపై . ఎగసిపడి యువతను స్వాతంత్ర ఉద్యమంలో భాగస్వామ్యులు చేసిన వీరుడు భగత్ సింగ్ అని వారన్నారు పన్నెండేళ్ళ కే భారత జాతి విముక్తి కోసం ఉద్యమం ప్రయాణాన్ని అవ్వ పోసుకొని ని 14 ఏళ్లకే భారత స్వతంత్ర సంగ్రామం లోకి అడుగులేసి 23 ఏళ్లకే ఉరితాళ్లు ముద్దాడిన వేగుచుక్క వారన్నారు ధైర్యానికి దేశ భక్తికి ప్రతీకగా వీరత్వానికి మారుపేరుగా నవతరానికి భగత్సింగ్ ఒక స్ఫూర్తిగా నిలిచాడని వారన్నారు జూలియన్ వాలాబాగ్. దారుణాలు చూసి రగిలిపోయి సామ్రాజ్యవాద బ్రిటిష్ పాలకులపై ఉద్యమాన్ని మహా ఉద్యమంలో సాగించాడు సహాయక నిరాకరణ.ఆనాటి వారి త్యాగాలను కేంద్రంలో మీ బిజెపి ప్రభుత్వం చరిత్రను వక్రీకరించి అమూర్ల త్యాగాలను కించపరిచే విధంగా వక్రీకరిస్తున్నారని ధ్వజమెత్తారు మత చాందస వాద విధానాలు సామ్రాజ్య వాద దోపిడి పాలసీపై తిరుగుబాటు చేసేందుకు త్యాగాన్ని స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఇంట్లో ఒక భగత్ సింగే అంతరాల వ్యవస్థను ధ్వంసం చేస్తూ సమాజ మార్పు కోసం ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు షేక్ జానిమియసింగ్నరసింహారావు సిద్దినేని కరుణ కుమార్ రావి శివరామకృష్ణ. మేకల శ్రీనివాసరావు తాటి వెంకటేశ్వర్లు ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శిల నానబాల రామకృష్ణ ఇటికాల రామకృష్ణఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు గాదె లక్ష్మీనారాయణ సిపిఐ జిల్లా నాయకులు బోడ వీరన్న సైదా. తాటి నిర్మల. ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్. జిల్లా నాయకులు శ్రావణ్ శ్రీనాథ్ రెడ్డి ఉపేందర్ ఉపేందర్ రవి. శివ నాయక్ వంశీ మనోజ్ ప్రతాప్ రాకేష్ గణేష్ గోపి రోహిత్ జీవన్ సబీర్ తదితరులు పాల్గొన్నారు

# ప్రాథమిక పాఠశాలకు ఎల్ఈడి టీవీ బహుకరణ



**గజ్వేల్ సెప్టెంబర్ 28(మన వార్త ప్రతినిధి జీ మురళి)**

గజ్వేల్ నియోజకవర్గం లోని తూప్రాన్ మండల్ యావపూర్ ప్రాథమిక ఉన్నత పాఠశాల లో తలకొక్కుల చంద్రకళ లక్ష్మణ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఒకటవ తరగతి నుండి ఏడవ తరగతి వరకు విద్యార్థిని విద్యార్థులకు డిజిటల్ పాఠాలు బోధించడానికి టీవీ ఎల్ఈడి స్క్రీన్ అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ తలకొక్కుల లక్ష్మణ్, కోశాధికారి టీ.దుర్గా ప్రసాద్, కార్యదర్శి టీ.మధు సూధన్ ముఖ్యఅతిథిగా మండల కాంప్లెక్స్ హెడ్మాస్టర్ శ్రీనివాస్, ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు అనురాధ, మాజీ సర్పంచ్ శేరి నర్సింహారెడ్డి, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ నాగరాజు, పాఠశాల ఉపాధ్యాయులు భానుచందర్ బ్రహ్మ రెడ్డి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మరియు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ వర్ధంతి సభలో సెట్విన్ చైర్మన్



**జహీరాబాద్, సెప్టెంబర్ 28 ( మనవార్త):** పస్థాపూర్ మాజీ సర్పంచ్ జి ప్రతాప్ రెడ్డి వర్ధంతి కార్యక్రమంలో సెటివిన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, జహీరా శాసన సభ్యులు అనిరుధ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సెట్విన్ చైర్మన్, శాసన సభ్యులు ఎస్వీ కన్వెన్షన్ లో ఉన్న ప్రతాప్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో, ప్రతాప్ రెడ్డి కుమారుడు శుక్లవర్ధన్ రెడ్డి, టీఎస్ఐడిసి మాజీ చైర్మన్ యండి తన్వీర్, మంకాల్ సుభాష్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులు, మాజీ జెడ్పీటీసీలు, యంపిపి లు, యంపిటిసి లు, సర్పంచ్ లు, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యుఐ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

# మృతుడు మూడవత్ సంగడ కుటుంబానికి రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్



**సెప్టెంబర్ 28 కల్వకుర్తి నియోజకవర్గం మనవార్త ప్రతినిధి**

కడ్తాల్ మండల గానుగుమర్ల తండ గ్రామ పంచాయతీకి చెందిన మూడవత్ సంగడ గురువారం సాయంత్రం మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, కడ్తాల్ మాజి జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ ఈరోజు ఉదయాన్నే సంగడ ఇంటికి చేరుకొని ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం సంగడ మృతదేహానికి పూలమాలేసి నివాళులర్పించారు. తదుపరి జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సంగడ కుటుంబ సభ్యులకు 5000/ వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ డైరెక్టర్ సేవ్య నాయక్ కడ్తాల్ గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ నాయకులు నరసింహ రామచంద్రయ్య శ్రీను పాండు గణేష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# హెల్త్ సెంటర్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



**మహబూబ్ నగర్. సెప్టెంబర్ 28. (మన వార్త ప్రతినిధి) :**

హన్వాడ మండలంలోని షేక్ పల్లి గ్రామంలో 20 లక్షల తో నిర్మించనున్న హెల్త్ సెంటర్ భవన నిర్మాణానికి శనివారం మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం అభయ హస్తం క్రింద అర్హులైన లబ్ధిదారులకు సబ్సిడీ సిలిండర్లు కోసం ?500/- లకే సిలిండర్లు అందించే పత్రాలను ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల తాహసిల్దార్ కిష్యానాయక్, ఎంపిడిఓ యశోద, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేందర్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, డిసిసి కార్యదర్శి టంకర కృష్ణయ్య యాదవ్, నాయకులు నవనీత , బొట్టు శీను, నరసింహులు గౌడ్, మాధవ్, సత్యం, డీలర్ యాదయ్య,, పెంట్యా నాయక్, కే రాజు, యాదిరెడ్డి, రఘుపతి రెడ్డి, శ్రీశైలం యాదవ్, తదితరులు పాల్గొన్నారు

## గజ్వేల్ పథ సంచాలన్ విజయవంతం చేయండి



**గజ్వేల్ సెప్టెంబర్ 28(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
గజ్వేల్ పట్టణంలో అక్టోబర్ 5వ తేదీన సాయంత్రం నిర్వహించనున్న పథ సంచాలన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కో -కన్వీనర్ ఎల్కంటి సురేష్ కోరారు. ఆర్ఎస్ఎస్ వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా దేశవ్యాప్తంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తుండగా గజ్వేల్ పట్టణంలో నిర్వహించే ఈ కార్యక్రమానికి దేశభక్తులైన జాతీయవాదులు ఆర్ఎస్ఎస్, బిజెపి మద్దతుదారులు, అభిమానులు ర్యాలీలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## కాంగ్రెస్ కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



**మహబూబ్ నగర్. సెప్టెంబర్ 28. (మన వార్త ప్రతినిధి) :**
హన్వాడ మండలం లోని వేపూర్ గ్రామానికి చెందిన బి.శివకుమార్ అనారోగ్యం తో మరణించారు ఆ విషయం మండల నాయకులతో తెలుసుకున్న మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి శనివారం శివకుమార్ ఇంటికి వెళ్ళి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం శివకుమార్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేందర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్, డిసిసి కార్యదర్శి టంకర కృష్ణయ్య యాదవ్, నాయకులు రఘు, వెంకటాద్రి , వై అచ్చన్న గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

## అడవుల పెంపకానికి వాసవి క్లబ్ ద్వారా సీడ్ బాల్స్ తయారీ



**సెప్టెంబర్ 28 మన వార్త ప్రతినిధి**
కల్వకుర్తి పట్టణంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వారి ఆదేశాల మేరకు కోటి సీడ్ బాల్స్ కార్యక్రమంలో భాగంగా ఈరోజు కల్వకుర్తి వాసవి క్లబ్ ఆధ్వర్యంలో చిన్నారి విద్యార్థులకు సీడ్ బాల్స్ ఆవశ్యకత తెలుపుతూ నో వాయిస్ స్కూల్ వారి సహకారంతో పదివేల సీడ్ బాల్స్ తయారు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అడిషనల్ ట్రెజరర్ కల్వ హరికృష్ణ, రీజియన్ చైర్మన్.జూలూరిసత్యనారాయణ ,జోన్ ఛైర్మెన్ కూన సంతోష్, వాసవి క్లబ్ ప్రెసిడెంటు చిదిరే శ్రీనివాసులు,జనరల్ సెక్రెటరీ కల్వ ఆంజనేయులు కోశాధికారి దుగ్గి అశోక్ స్కూల్ యాజమాన్యం బృంగి వివేకానంద,పావని దేవి స్కూల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో సీడ్ బాల్స్ తయారీ




**గజ్వేల్ సెప్టెంబర్ 28(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ కస్తూరి బాయి బాలికల పాఠశాలలో శనివారం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో వివిధ చెట్ల విత్తనాలు మట్టి లో కలిపి చిన్న చిన్న మట్టి బాల్స్ తయారు చేశారు ఈ సందర్భంగా వాసవి యూత్ క్లబ్ అధ్యక్షుడు జిల్లా ప్రసాద్ మాట్లాడుతూ ఇంటర్నేషనల్ వాసవి క్లబ్ అధ్యక్షుడు రవిచంద్రన్ ఆదేశాల మేరకు సీడ్ బాల్స్ తయారు చేయడం జరుగుతుందని ఈరోజు దాదాపు పదివేల సీడ్ బాల్స్ తయారు చేయడం జరిగిందని ఇందుకు సహకరించిన విద్యార్థినులు, వాసవి క్లబ్ సభ్యులు అందరికీ ధన్యవాదాలు తెలుపుతూ వాసవి క్లబ్ వారి బృహత్తర కార్యక్రమంలో పాలుపంచుకోవడం సంతోషంగా ఉందని భవిష్యత్తు తరాలకు అండగా ఉండే మంచి ఉద్దేశంతో పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని అందులో భాగంగా వినూత్న ఆలోచనతో వివిధ రకాల చెట్ల విత్తనాలు ఉపయోగించి మట్టి బాల్స్ తయారు చేసి వాటిని అటవీ అటవీ శాఖ వారికి అప్పజెప్పడం జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో గజల్ ప్రజ్ఞాపూర్ వాసవి క్లబ్ యూత్ ప్రధాన కార్యదర్శి కొమురవెల్లి సంపత్, కోశాధికారి కాపర్తి సంతోష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఆరె కటిక లకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే



**మహబూబ్ నగర్. సెప్టెంబర్ 28. (మన వార్త ప్రతినిధి) :**
ఆరెకటికలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, అలాగే పలు సమస్యలపైన తెలంగాణ సచివాలయంలో మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి కి ఆరె కటిక అభివృద్ధి సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు శనివారం ఉదయం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మీ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని, మీకు అండగా ఉంటానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాజా రామ, యం.నర్సింలు, జి. బి.అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ భవనానికి శంకుస్థాపన



**హన్వాడ . సెప్టెంబర్ 28( మన వార్త ప్రతినిధి ):** మండలంలోని, మాదారం గ్రామంలో ?8 లక్షలతో నూతన గ్రంథాలయ భవనానికి మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం అభయహస్తం పథకం ద్వారా 500/- లకే సబ్సిడీ సిలిండర్లు అందించే పత్రాలను లబ్ధిదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ యశోద, పిఆర్ ఎఇ సురేష్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేందర్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, డిసిసి కార్యదర్శి టంకర కృష్ణయ్య యాదవ్, వెంకట్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, రఘుపతి రెడ్డి, యాకమయ్య, బాల్ రెడ్డి, ఎల్లయ్య, నవనీత, వెంకట్ రాములు గౌడ్, గోపాల్ యాదవ్, యాదవ్ సంఘం అధ్యక్షులు నాగయ్య యాదవ్ , పంచాయతీ కార్యదర్శి వెంకట్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



**మహబూబ్ నగర్. సెప్టెంబర్ 28. (మన వార్త ప్రతినిధి) :**
హన్వాడ మండలం లోని వేపూర్ గ్రామానికి చెందిన బి.శివకుమార్ అనారోగ్యం తో మరణించారు ఆ విషయం మండల నాయకులతో తెలుసుకున్న మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి శనివారం శివకుమార్ ఇంటికి వెళ్ళి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం శివకుమార్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేందర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్, డిసిసి కార్యదర్శి టంకర కృష్ణయ్య యాదవ్, నాయకులు రఘు, వెంకటాద్రి , వై అచ్చన్న గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

# పోషణ అభియాన్ ప్రోగ్రాం

**మహమ్మదాబాద్ . సెప్టెంబర్ 28( మన వార్తా ప్రతినిధి )**
మహమ్మదాబాద్ మండలంలోని మంగంపేట్ సెక్టార్ ఆధ్వర్యంలో పోషన్ అభియాన్ ప్రోగ్రాం లో ముఖ్య అతిథి గా సఖి సెంటర్ సౌజన్య అరుణ పాల్గొని ప్రశాంగించారు. ముఖ్య%శీ%గా కిషోర బాలికల వయసు నుండి బాలింత అయ్యే వరుకు పోషకాల తో కూడిన ఆహారం తీసుకోవాలని కోరినారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో 2018 లోనే పోషణ అభియాన్ ప్రోగ్రాం ని స్టార్ట్ చేసినారు అని, అన్ని తెలిసిన అంగన్వాడీ టీచర్లు చెప్పిన విధంగా పాటిస్తే పరిపక్వత పొందిన ఆరోగ్య కరమైన సంతానం కలుగుతుంది అని అన్నారు. అనంతరం చిన్న పిల్లలకు అన్న ప్రాసన, గర్భిణీ స్త్రీ లకు శ్రీమంతం చేసి వారికి చీరాలు, గాజులు, పండ్లు పెట్టి సత్కరించారు. ఈ కార్యక్రమంలో సఖి సెంటర్ సౌజన్య అరుణ హెల్త్ డాక్టర్ కిషోర్ హెల్త్ సూపర్వైజర్ అంబాదాస్ అంగన్వాడీ సూపర్ వైజర్ మల్లమ్మ పద్మావతి అంగన్వాడీ టీచర్లు ఆశ వర్కర్ ఆయాలు, సెక్టార్ అంగన్వాడీ టీచర్లు, గర్భిణీ స్త్రీ లు, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీకృష్ణ కళ్యాణం...



**జమ్మికుంట, సెప్టెంబర్ 28( మన వార్త ప్రతినిధి):**
భగవద్గీత జ్ఞాన మందిరంలో శ్రీకృష్ణుని కళ్యాణ మహోత్సవం వైభవంగా జరిగింది.జమ్మికుంట భగవద్గీత జ్ఞాన మందిరంలో భాగవత సప్తాహం కార్యక్రమంలో భాగంగా మరియు ఏకాదశి సందర్భంగా 18 అధ్యాయాల భగవద్గీత పారాయణం,శ్రీకృష్ణుని కళ్యాణ మహోత్సవం వేదపండితుల మంత్రోచ్చారణ తో వైభవంగా నిర్వహించారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీకృష్ణుని కళ్యాణ మహోత్సవాన్ని తిలకించి తరించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కబరస్తాన్ కు కాంపౌండ్ నిర్మించాలి



**శంకరపట్నం,సెప్టెంబర్ 28 (మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
ముస్లిం మైనారిటీలకు సంబంధించిన స్మశాన వాటిక (కబరస్తాన్) కు కాంపౌండ్ నిర్మించాలని ఎమ్మెల్యే కు వినతిపత్రం అందించారు. శంకరపట్నం మండలం చింతకుంట గ్రామానికి చెందిన ముస్లింలు స్మశాన వాటికకు వెళ్లడానికి దారిలేక ఇబ్బందులు పడుతున్నామని అలాగే స్మశాన వాటికకు కాంపౌండ్ వాల్ లేకపోవడంతో వర్షాలు పడినప్పుడు వరద వచ్చి సమాధులు నీట మునుగుతున్నాయని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కు శనివారం క్యాంపు కార్యాలయంలో చింతగుట్ట గ్రామ ముస్లిం కులస్తులు వినతిపత్రం ఇచ్చారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి నిధులు కేటాయిస్తానని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఎండి గౌస్ మియా, ప్రధాన కార్యదర్శి ఎండి సలీం,సభ్యులు ఎండి ఖాజా,అంకుస్, చాంద్ మియా, కుర్బన్, రషీద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంఈఓ ని శాలువాలతో సత్కరించిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు వంగ రామకృష్ణ..



**సెప్టెంబర్: 28 : ఇల్లందకుంట ( మన వార్త ప్రతినిధి)**
శనివారం రోజున ఇల్లందకుంట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వంగ రామకృష్ణ ఇటీవల ఇల్లందకుంట మండలో ఎంఈఓ గా బాధ్యతలు స్వీకరించిన కె రాములు నాయక్ ని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎండి .రఫీ,భోగం శ్యామ్,భోగం రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఇంద్రానగర్ కాలనీలో కమిటీ హాల్ పేరుతో ప్రధాన రోడ్డు కబ్జాలి



కల్వకుర్తి మున్సిపల్ కమిషనర్ కి ఫిర్యాదు చేసిన కాలనీవాసులులి కల్వకుర్తి పట్టణంలోని ఇంద్రానగర్ కాలనీ రోడ్ నెంబర్ 4 లో ఉన్న బంగారు మైసమ్మ టెంపుల్ పక్కన ప్రభుత్వ స్థలం ఉంది ఆ స్థలంలో మందులోల్ల కులస్తులకు కమిటీ హాల్ కోసం కేటాయించారు. భూమి పూజ చేసి రాత్రికి రాత్రే కమిటీ హాల్ కట్టడం చేశారని నాగర్ కర్నూల్ రోడ్డు నుండి ఇంద్రానగర్ కాలనీకి వెళ్లే ప్రధాన రహదారిని కబ్జా చేసి కడుతున్నారని ఇంద్రానగర్ రోడ్ నెంబర్ 4 కాలనీవాసులు మీడియా మిత్రులకు తెలిపారు.ఇట్టి విషయంపై కల్వకుర్తి మున్సిపల్ కమిషనర్ కి చైర్మన్ కి అవసరమైతే జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేయడం జరుగుతుందని తక్షణమే కల్వకుర్తి మున్సిపల్ అధికారులు స్పందించి రోడ్డును ఆక్రమించి కడుతున్న కమిటీ హాల్ పనులు ఆపి చర్యలు తీసుకోవాలని యాదమ్మ. సరోజినమ్మ. శారదమ్మ. జంగయ్య. నరసింహ. దామోదర్ తదితరులు కోరారు.

# ఉపాధ్యాయ పదవీ విరమణ అభినందన సభ




**గండీడ్ .సెప్టెంబర్ 28. (మన వార్త ప్రతిని ) :**
గండీడ్ మండలం యంపిపిఎస్ రెడ్డిపల్లి పాఠశాలలో పని చేస్తున్న కె.కొండయ్య పదవీ విరమణ అభినందన సభలో ముఖ్య అతిథులుగా మండల విద్యాధికారి ఆర్ జనార్ధన్, మరియు బదిలీపై వెళ్లిన మండల విద్యాధికారి వెంకటయ్య, పాల్గొని ఉపాధ్యాయ వృత్తి ఎంతో గౌరవప్రదమైనదని సమాజానికి మార్గదర్శి అని తెలియజేశారు. ఈ సమావేశంలో అధ్యక్షులుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి సుధాకర్ రెడ్డి, పి ఆర్ టి యు టి ఎస్ మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు మదన్ మోహన్ యాదవ్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు జైపాల్ రెడ్డి గారు, జిల్లా సలహాదారు రవీందర్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు మోహన్ రెడ్డి, కార్యదర్శి శ్రీకాంత్, జిల్లా పిఆర్టియు ఉపాధ్యక్షులు కొండయ్య, టిఎస్ సిపిఎస్ ఈయు జిల్లా ప్రధాన కార్యదర్శి కేఎం చంద్రకాంత్, టిజియుఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి హరిలాల్, గండేడ్ మండల పిఆర్టియుటిఎస్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు- శ్రీనివాసరెడ్డి కృష్ణయ్య, గౌరవ అధ్యక్షులు రాజేందర్రెడ్డి, మండల యుటిఎఫ్ అధ్యక్షులు గంట శ్రీనివాస్, టిపిఆర్టియు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు- మహిపాల్ రెడ్డి సంజీవరెడ్డి, టి జి యు ఎస్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు- రవీందర్ లక్ష్మణ్, టి ఎస్ సి పి ఎస్ ఈ యు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు- శ్రీనివాస్ రెడ్డి లక్ష్మయ్య మహమ్మదాబాద్ పి ఆర్ టి యు టి ఎస్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు- భీమ్ రెడ్డి శ్రీనివాస్, మాజి ఎంపీపీ శ్రీమతి శాంతి రంగ్యా, మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, సంజీవరెడ్డి, కృష్ణారెడ్డి, కృష్ణయ్య, రవి తదితరులు మరియు మండలంలోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పత్రిక విలేకరులు వివిధ గ్రామాల ప్రజలు మరియు రెడ్డిపల్లి పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అఖిల భారత పద్మశాలి యువజన విభాగం జిల్లా అధ్యక్షునిగా కృష్ణ



**-ప్రధాన కార్యదర్శిగా కందికట్ల ప్రశాంత్**
**-నియామక పత్రాలు అందజేసిన జిల్లా అధ్యక్షులు బచ్చు ఆనందం**
**కమలాపూర్ సెప్టెంబర్ 28(మనవార్త ప్రతినిధి కళ్యాణ్)**

హనుమకొండ జిల్లా అఖిలభారత యువజన విభాగం జిల్లా అధ్యక్షునిగా కమలాపూర్ మండలంలోని మర్రిపెల్లిగూడెం గ్రామానికి చెందిన పోరండ్ల కృష్ణ ప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా పంగిడిపల్లి గ్రామానికి చెందిన కందికట్ల ప్రశాంత్ ను నియమిస్తూ అఖిలభారత పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు బచ్చు ఆనందం నియామక పత్రాలను అందజేశారు. మర్రిపెల్లిగూడెం చేనేత సహకార సంఘం అధ్యక్షునిగా, కేడీసీసీ బ్యాంకు డైరెక్టర్ గా పనిచేసిన పోరండ్ల కృష్ణ ప్రసాద్ గత రాజకీయ అనుభవంను దృష్టిలో ఉంచుకొని పద్మశాలి యువజన విభాగాన్ని బలోపేతం చేయడానికి జిల్లా పగ్గాలను అప్పగించడం జరిగింది. నూతనంగా అధ్యక్షునిగా నియమితులైన అధ్యక్షులు కృష్ణ ప్రసాద్, ప్రధాన కార్యదర్శి ప్రశాంత్ కమిటీకి సహకరించిన జిల్లా అధ్యక్షులు బచ్చు ఆనందం, రాష్ట్ర ఉపాధ్యక్షులు వడ్నాల నరేందర్,రాష్ట్ర కార్యదర్శి తౌటం రవీందర్ , ప్రధాన కార్యదర్శి కేదాసి వెంకటేశ్వర్లు, కమలాపూర్ మండల అధ్యక్షులు బొప్ప శివశంకర్,పోరండ్ల రమేష్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ, పద్మశాలీల సమస్యల సాధన కోసం కుల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తామన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం



**-కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు: గోపగోని బసవయ్య గౌడ్**
**శంకరపట్నం,సెప్టెంబర్ 28 (మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరమని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోపగోని బసవయ్యగౌడ్ అన్నారు. మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు శంకరపట్నం మండలంలోని కన్నాపూర్ గ్రామానికి చెందిన ముత్తోజు మురళికి రూ..60 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు మంజూరవడంతో లబ్ధిదారునికి శనివారం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో కలిసి బసవయ్య గౌడ్ అందజేశారు. ఈ సందర్భంగా బసవయ్య మాట్లాడుతూ.. పేదలకు కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ పథకం అమలు చేస్తున్నారని దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు తాటికొండ సదానందం, సింగిల్ విండో మాజీ చైర్మన్ కాల్వ పాపిరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ అడితం కుమారస్వామి, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు కాటం సంపత్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు పిన్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి,బూత్ కమిటీ అధ్యక్షులు గండికోట రవి,రవీంద్ర రెడ్డి, నారాయణ రెడ్డి,నాయకులు తిరుపతి రెడ్డి సీనియర్ నాయకులు సమ్మిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


## ఆర్టీసీ బస్టాండ్ లో బస్సులు నిలుపుదల చేయాలి....



**మంచిర్యాల్ సెప్టెంబర్ 28 (మన వార్త ప్రతినిధి )**

మందమర్రి పట్టణంలోని మార్కెట్ సెంటర్లో గల ఆర్టీసీ బస్టాండ్ లో అన్ని బస్సులు నిలుపుదల చేసే విధంగా చూడాలని కోరుతూ శనివారం మంచిరాల డిపో మేనేజర్ జనార్ధన్ కు బి ఎస్ పి పార్టీ చెన్నూరు నియోజకవర్గ ఇన్చార్జి ముల్కాల రాజేంద్రప్రసాద్ వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్షల వ్యయంతో నిర్మించిన బస్టాండులోకి బస్సులు రాకపోవడం మూలంగా నిరుపయోగంగా మారిందని పేర్కొన్నారు. ప్రతిరోజు మందమరి నుండి పెద్ద సంఖ్యలో ప్రయాణికులు కరీంనగర్ మంచిర్యాల గోదావరిఖని పెద్దపెల్లి లాంటి ప్రాంతాలకు వెళుతూ ఉంటారని చెప్పారు. బస్టాండు లోకి బస్సులు రాకపోవడం తో ప్రైవేట్ వాహనాలను ఆశ్రయిస్తున్నారని దీనివల్ల ఆర్టిసి పెద్ద మొత్తంలో ఆదాయం కోల్పోతుందని చెప్పారు. అంతేకాకుండా ఇటీవల రాష్ట్రీయ రహదారి మున్సిపాలిటీ సమీపంలో బస్ షెల్టర్ ఏర్పాటు చేశారని అయినప్పటికీ ఒక్క బస్సు కూడా ఆగడం లేదని పేర్కొన్నారు. దీనితో ప్రయాణికులు విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. మందమరి ఆర్టీసీ బస్టాండుకు ఆయా ప్రాంతాల బస్సులు వచ్చేలా చూడడంతో పాటు బస్సు షెల్టర్ వద్ద బస్సులు హాల్టింగ్ అయ్యేలా చూడాలని తెలిపారు. లేనిపక్షంలో తమ పార్టీ ఆధ్వర్యంలో ప్రయాణికుల ప్రయాణ సౌకర్యార్థం ఆందోళన చేపడతామని పేర్కొన్నారు. దీనిపై డిపో మేనేజర్ కానుకూలంగా స్పందించారని ఆయన తెలిపారు.

## ఓపెన్ నేషనల్ కరాటే చాంపియన్‌షిప్-2024 బ్రోచర్ ఆవిష్కరణ...




**హైదరాబాద్, సెప్టెంబర్ 28, మన వార్త**

2024 జీవీఆర్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో నవంబర్ 3వ తేదీన హైదరాబాద్‌లోని కోట్ల విజయభాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియం,యూసఫ్ గూడా వద్ద 19వ ఓపెన్ నేషనల్ కరాటే చాంపియన్‌షిప్-2024 పోటీలు నిర్వహించనున్నట్లు అకాడమీ డైరెక్టర్ డాక్టర్ జీవీఎస్ గోపాల్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా శనివారం కాచిగూడలోని అకాడమీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రముఖ సీనియర్ అడ్వకేట్ అశోక్ ఆనంద్ కుమార్ హిమాయత్ నగర్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్న గౌడ్, డాబర్ ఫ్రూట్ జ్యూస్ స్పాన్సర్ లయన్స్ క్లబ్ డిస్టిక్ వైస్ గవర్నర్ డాక్టర్ విజయలక్ష్మి,ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ ఉమామహేశ్వర్ పాల్గొని ఈ పోటీల బ్రోచర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కరాటే వయస్సుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ నేర్చుకోవాల్సిన కళ అని, దీని ద్వారా ఆత్మరక్షణతో పాటు శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని సూచించారు.ఈ కరాటే పోటీల్లో పాల్గొనదలచిన వారు తమ వివరాల కోసం సెల్: 9494112424 నంబర్‌లో సంప్రదించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో నర్సింగ్ రావు,కరీం,సుభాష్, శ్యాంకుమార్ హంస,అమృత రెడ్డి,ఘన సంతోషిణిరెడ్డి, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన టిఆర్ఎస్ కౌన్సిలర్ పార్వతీ విజయ



**-ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి...**
**మంచిర్యాల్ సెప్టెంబర్ 28 ( మన వార్త ప్రతినిధి)**

మంచిర్యాల జిల్లా కేతనపల్లి మున్సిపాలిటీ 21 వ వార్డు టిఆర్ఎస్ కౌన్సిలర్ పార్వతీ విజయ శనివారం మంచిర్యాలలోనిచెన్నూరు ఎమ్మెల్యే వివేక వెంకటస్వామి నివాసంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆమెకు పార్టీ కండువా కాఫీ ఎమ్మెల్యే సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రచారం చేయాలని తెలిపారు. గత ప్రభుత్వం రాష్ట్ర ఖజానాను ఖాళీ చేసిందని నిధులు లేకున్నా సంక్షేమ పథకాలు కొనసాగిస్తున్న ఘనత తమ ప్రభుత్వం దే అని ఆయన తెలిపారు. ప్రభుత్వ పనితీరును దృష్టిలో పెట్టుకొని చాలామంది పార్టీలకతీతంగా తమ పార్టీలో చేరుతున్నారని తెలిపారు. నియోజకవర్గంలోని మూడు మున్సిపాలిటీల అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేయించడం జరుగుతుందని చెప్పారు. ఇప్పటికే కేతనపల్లి మున్సిపాలిటీలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు పూర్తికావస్తున్నాయని పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చినటువంటి హామీలన్నిటిని నెరవేరుస్తూ ప్రజల సంక్షేమం అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నానని చెప్పారు. తన పేరు చెప్పుకొని అక్రమాలకు అవినీతికి పాడుపడితే ఎంతటి వారినైనా ఉపేక్షించే పరిస్థితులు ఉండవని హెచ్చరించారు. నాయకులంటే ప్రజలకు జవాబుదారీగా పనిచేస్తూ వారి సమస్యల పరిష్కారానికి విచ్చేయాలని చెప్పారు. ప్రజా సమస్యల సాధన ప్రభుత్వ పనితీరును ప్రజల్లోకి తీసుకు వెళుతూ నిస్వార్థంగా పనిచేసే వారికి పార్టీలో తగిన ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. ప్రభుత్వాన్ని విమర్శించే వారి విమర్శలను తిప్పికొడుతూ ప్రజలకు వాస్తవాలు వెల్లడించాలని చెప్పారు. ఎవరికి ఎలాంటి సమస్యలు ఉన్న నేరుగా తనకు ఫోన్ చేసిన స్పందిస్తానని చెప్పారు. ఈ సందర్భంగా పార్వతి విజయ మాట్లాడుతూ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అరుపులకందెల ముందుకు వెళతానని పేర్కొన్నారు. పార్టీలో అందరితో మమేకమై పనిచేస్తానన్నారు. మచ్చలేని నాయకుడిగా పేరు ఉన్నటువంటి చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి పార్టీ కోసం ఏది ఆదేశించిన దాని తూచా తప్పకుండా నిత్య కార్యకర్తల పని చేస్తానని చెప్పారు. తన వార్డులో ప్రభుత్వ పథకాలపై ఇంటింటా ప్రచారం చేస్తూ ఇటీవల 500 రూపాయలకు ప్రవేశపెట్టినటువంటి గ్యాస్ పథకంపై మహిళల చేత ప్రభుత్వ కృతజ్ఞత సభ కూడా నిర్వహిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణాపూర్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు. నాయకులు పి రఘునాథరెడ్డి అబ్దుల్ అజీజ్ గాన్ల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు వైద్య పరీక్షలు..



**జమ్మికుంట, సెప్టెంబర్ 28( మన వార్త ప్రతినిధి):**

వరల్డ్ హార్ట్ డే ని పురస్కరించుకొని వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ఫర్హానుద్దీన్, డాక్టర్ చందన ఆధ్వర్యంలో జమ్మికుంట మున్సిపల్ పాత కార్యాలయంలో హెల్త్ క్యాంప్ నిర్వహించారు.పారిశుధ్య కార్మికులకు వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు.ఈ హెల్త్ క్యాంపుకి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వర్ రావు, మున్సిపల్ కమిషనర్ ఎండీ ఆయాజ్ మరియు హుజురాబాద్ డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ హాజరైయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రస్తుత కాలంలో వృద్ధులలో కాకుండా యువతలో కూడా గుండె జబ్బుల ప్రమాదం వేగంగా పెరుగుతుందని అన్నారు. మారుతున్న జీవనశైలి, ఆహారపు అలవాట్లు, ఒత్తిడి తో కూడిన జీవితం ఇందుకు ప్రధాన కారణాలని తెలిపారు. గుండె జబ్బుల నుండి రక్షింపబడాలంటే ప్రతిరోజూ వ్యాయామం చేస్తూ సమతుల్య ఆహారం,ఒత్తిడిని తగ్గించడం, జీవనశైలిని మెరుగుపర్చుకోవాలని సూచించారు.పట్టణ మరియు గ్రామీణ ప్రజల ఆరోగ్య సంరక్షణ లో పారిశుధ్య కార్మికుల పాత్ర వెలకట్టలేనిది అన్నారు. ఐ సి టి సి అండ్ ఐ ఆర్ డీ సి కౌన్సిలర్ బి బబిత పారిశుధ్య కార్మికులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమములో మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్ రావు, మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ ఆయాజ్, కౌన్సిలర్ ఆర్ రాజకుమార్, మున్సిపల్ మేనేజర్ రాజిరెడ్డి, డిప్యూటీ డిఎంఅండ్ హెచ్ ఓ డాక్టర్ చందు,డిస్ట్రిక్ట్ హెల్త్ ఎడ్యుకేటర్ ప్రతాప్,హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, హెల్త్ సూపర్ వైజర్స్ అరుణ, రత్నకుమారి, మున్సిపల్ హెల్త్ అసిస్టెంట్ పి మహేష్, హెల్త్ అసిస్టెంట్ నరందర్, రామక్రిష్ణ ల్యాబ్ టెక్నీషియన్, సాయికుమార్ స్టాఫ్ నర్స్ మరియు ఏ ఎన్ ఎం మంజుల, వనజ, రాధ, ఆశాకార్యకర్తలు మరియు కార్మికులు పాల్గొన్నారు.ఎయిడ్స్ గురించి ఐ సి టి సి ఐ ఆర్ డీ సి కౌన్సిలర్ బి బబిత పారిశుధ్య కార్మికులకు అవగాహన కల్పించిన్నారు.

## కాసిపేట టన్నెల్ ను సందర్శించిన మందమర్రి ఏరియ జి.ఎం జి.దేవేందర్



**మంచిర్యాల్ సెప్టెంబర్ 28 (మన వార్త ప్రతినిధి )**

ఈరోజు మందమర్రి ఏరియాలోని కాసిపేట-01టన్నెల్ ను మందమర్రి ఏరియ జి.ఎం జి.దేవేందర్ సందర్శించారు.

ముందుగా గని కార్యాలయంలో వివిధ మ్యాప్ లు ప్లాన్లను పరిశీలించారు.రోజువారిగా సాధిస్తున్న ఉత్పత్తి లక్ష్యాలను పెంచాలని, ఎల్లప్పుడూ రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించాలని ఆయన అధికారులకు సూచించారు.తరువాత కాసిపేట 1%నా% టన్నెల్ పరిసరాలలో జివిం జి దేవేందర్ గారు మరియు గరీ మేనేజర్ భూ శంకరయ్య మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కేకే గ్రూప్ ఏజెంట్ రాందాస్, గని మేనేజర్ భూ శంకరయ్య, గ్రూప్ ఇంజనీర్ రాంప్రసాద్, మరియు అధికారులు పాల్గొన్నారు.

## ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**-ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్....**
**-రాజన్న సిరిసిల్ల డిస్ట్రిక్ట్ అడ్మినిస్ట్రేషన్ ఆధ్వర్యంలో రుద్రంగిలో జాబ్ మేళా....**
**రుద్రంగి, సెప్టెంబర్ 28, మన వార్త (ప్రతినిధి స్వామి)**

యువత వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పిలుపు నిచ్చారు. రాజన్న సిరిసిల్ల డిస్ట్రిక్ట్ అడ్మినిస్ట్రేషన్ ఆధ్వర్యంలో రుద్రంగి మండల కేంద్రంలో రెడ్డీస్ ఫంక్షన్ హాల్ మెగా జాబ్ మేళా శనివారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. జాబ్ మేళాకు జిల్లాతో పాటు హైదరాబాద్ వివిధ జిల్లాలకు చెందిన 12 ప్రైవేటు కంపెనీలు రాగా, 375 మంది యువత వచ్చారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఏర్పాటు చేసిన ఆయా సంస్థల స్టాల్స్ ను సందర్శించారు. ఆయా సంస్థల్లో ఎందరికి ఉపాధి అవకాశాలు కల్పిస్తారు? ఉద్యోగం చేసేది ఎక్కడ? చేసే పని ఏమిటి? వేతనాలు ఎంత ఇస్తారు? వసతి సౌకర్యంహా కల్పిస్తారా తదితర అంశాలపై ఆరా తీశారు.యువతకు ఉద్యోగావ కాశాలు కల్పించే అంశంపై పక్కా ప్రణాళికతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళుతుందని తెలిపారు. హైదరాబాద్లో స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నదని వివరించారు. ప్రభుత్వ ఉద్యోగాలతోపాటుగా ప్రైవేటు కంపెనీల్లో యువతకు కొలువులు ఇప్పించేందుకు జాబ్ మేళాలు చేపడుతున్నదని పేర్కొన్నారు. యువత వివిధ అంశాల్లో ప్రత్యేక నైపుణ్యాలు పెంపొందించుకోవాలని పిలుపు నిచ్చారు. యువత ఉద్యోగాలు ఎక్కడ వచ్చినా వెళ్లాలని సూచించారు. వేములవాడ నియోజకవర్గ పరిధిలో ప్రతినెల ఆఖరి శనివారం జాబ్ మేళాలు నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు.ప్రజా ప్రభుత్వం లో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేస్తూ ముందుకు పోతున్నామని రుద్రంగిలో పుట్టి పెరిగిన వాడిగా మండల కేంద్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్తాననిహా పేర్కొన్నారు. మొన్నటి రోజున రుద్రంగిలో స్మశాన వాటిక నిర్మాణ స్థలాన్ని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పరిశీలించారని, అలాగే గ్రామంలోని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ జాబ్ మేళాలో 50 మందికి నియామక పత్రాలను పంపిణీ చేశారు. ఆయా కంపెనీలు 100 మందిని ఎంపిక చేశాయి.. వారిలో తుది పరీక్షల అనంతరం ఎంపికైన వారికి నియామక పత్రాలు అందజేస్తా రని జిల్లా ఉపాధి కల్పన అధికారి రాఘవేందర్ తెలిపారు.ఇక్కడ జిల్లా ఉపాధి కల్పన అధికారి రాఘవేందర్, ఆయా కంపెనీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.జిల్లా పౌర సంబంధాల అధికారి రాజన్న సిరిసిల్ల చే జారీ చేయనైనది.

# స్వచ్ఛతతో ఆరోగ్యం ఆహ్లాదం...




**-స్వచ్ఛత హీ సేవా" లో ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్**

**రుద్రంగి ,సెప్టెంబర్ 28(మన వార్త ప్రతినిధి స్వామి)**

స్వచ్ఛత పనులతో అందరికీ ఆరోగ్యం ఆనందం సిద్ధిస్తుందని ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.హాస్వచ్ఛభారత్ మిషన్ గ్రామీణ్, ఆగా ఖాన్ ఫౌండేషన్ సంయుక్తంగా ఈ కార్యక్రమం నిర్వహించారు.రాష్ట్ర ప్రభుత్వం అగాఖాన్ ఫౌండేషన్‌తో కలిసిహా రుద్రంగి మండల కేంద్రంలో శనివారం నిర్వహించినహా "స్వచ్ఛత హీ సేవా" కార్యక్రమానికి ముఖ్య అతిథిగాహా ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో ర్యాలీ తీసి, స్వచ్ఛత హీ సేవపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఏక్ పేడ్ మాకీ నామ్ నాటడం కార్యక్రమంలో భాగంగా ఆ స్కూల్ ఆవరణలో ప్రభుత్వ విప్ విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. విద్యార్థులకు స్వచ్ఛత ఈ సేవకు సంబంధించిన పెయింటింగ్ పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో సఫాయిమిత్ర సురక్ష క్యాంపు నిర్వహించారు. సఫాయి కార్మికులందరికీ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. పలువురు పారిశుధ్య కార్మికులను సన్మానించి, ప్రభుత్వ విప్ మాట్లాడారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రత పాటిస్తే సీజనల్గా వచ్చే రోగాలు దూరం అవుతాయని వివరించారు. మొక్కలు నాటి సంరక్షిస్తే ఆరోగ్యం. పచ్చని చెట్లు ఆహ్లాదాన్ని పంచుతాయని పేర్కొన్నారు. ఇక్కడ ఎంపీడీవో నటరాజ్, ఫౌండేషన్ ప్రతినిధులు సెల్వరాజ్, రమణి, ఎస్ బీ ఎం ఐఈసీ కన్సల్టెంట్ సురేష్, ఎంఐఎస్ కన్సల్టెంట్ బి ప్రేమ్ కుమార్, డీవై ఈఈ ప్రేమ్, వైద్య, పారిశుధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ నవ నిర్మాణ్ సమితి ప్రధాన కార్య దర్శి, ఇక లేరు..



**జమ్మికుంట, సెప్టెంబర్ 28( మన వార్త ప్రతినిధి):**

జమ్మికుంట గ్రామ నవ నిర్మాణ్ సమితి -కృషి విజ్ఞాన కేంద్రం, మాజీ ప్రధాన కార్య దర్శి ముద్దసాని సత్యనారాయణ రెడ్డి శనివారం పరమ పదించారు.ముద్దసాని సత్యనారాయణ రెడ్డి కరీంనగర్ జిల్లా వాస్తవ్యులు 1950 వ సంవత్సరం లో వేగూరు పల్లి (గ్రామం) లో మానకొండూర్ (మండలం) లో జన్మించారు. న్యాయ వ్యాది పట్టా తీసుకున్నా గాని తాను మాజీ శాసన్ సభ్యులు దివంగత పరిపాటి జనార్దన్ రెడ్డి ఆశయాల మేరకు ఆయన అడుగు జాడల్లో నడిచేందుకు సన్నద్ధమయ్యారు.1986 లో గ్రామ నవనిర్మాణ్ సమితి మొదలయినప్పటి నుండి వివిధ విభాగాలాలో పలు సేవలు అందించారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట విద్యామండలి లో పి జె ఆర్ బీ ఎడ్ కాలేజ్ అఫ్ ఎడ్యుకేషన్-హుజురాబాద్ , కిసాన్ వొకేషనల్ కాలేజ్-జమ్మికుంట లను స్థాపించి చాల మందికి స్వయం ఉపాధి పొందేలా తీర్చి దిద్దారు,ఎందరో విద్యార్థిని విద్యార్థులు అధ్యాపకులుగా మారారు.గ్రామ నవ నిర్మాణ్ సమితి ఆధ్వర్యం లో "మద్యపానం నిషేధం" నినాదం తో చాటింపు కార్యక్రమాలు,సమూహ చర్చలు ,సమావేశాలు నిర్వహించి చాలా గ్రామాలలో వెలుగులు నింపారు. పర్యావరణ పరిరక్షణ లో భాగంగా చెట్లు నాటించె కార్యక్రమాలు చేపట్టారు.చాలా కుటుంబాల సమస్యలని "ఫామిలి కౌన్సిలింగ్ సెంటర్స్ "ద్వారా సామాజిక భాద్యతలు నిర్వర్తించి, వారి జీవితాలను బాగు పరిచారు.కుటుంబ నియంత్రణపై అవగాహన కార్యక్రమాలతో జనాభా నియంత్రణ పై ఊరూరా అవగాహన కల్పించారు."కుష్టు నివారణ సంఘ్" ద్వారా చాలా మంది ఆరోగ్య పరిరక్షణ భాద్యతలు తీసుకొని, వారందరికి పునరావాస కేంద్రాలను వాసాల మర్రి ,తనుగుల గ్రామాలలో ఏర్పరిచారు.ఎయిడ్స్ పై అవగాహన కల్పిస్తూ ఆరోగ్యాన్ని పెంపొందించే విధంగా చాలా మంది యువతకు పెద్దలకు వివిధ గ్రామాలలో కార్యక్రామాలు నిర్వహించారు.జమ్మికుంట ఆశ్రమ పాటశాల ఏర్పాటులో కూడా తనవంతు సాయం చేసారు.న్యాయ పరమైన చట్టాలపై అవగాహన కార్యక్రమాలను ను గ్రామీణ యువతకు ,అధికారులకి వివధ సమావేశాల ద్వారా చేరేలా చేసారు.1992 వ సంవత్సరం లో కేవికే లో చేరి రైతుల పక్షపాతిగా వివిధ కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించారు.2019 వ సంవత్సరం లో కేవికే సేవలనుండి స్వతహాగా అనారోగ్య దృష్ట్యా విధులనుండి నిష్క్రమించారు.

## రాష్ట అధ్యక్షులుగా నియమితులు అయ్యిన డా.గడల శ్రీనివాసరావుకు శుభాకాంక్షలు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 28 (మన వార్త ప్రతినిధి)**

బి.సి.సాధికారిత రాష్ట్ర అధ్యక్షులుగా నియమితులు అయ్యిన తెలంగాణ రాష్ట్ర మాజీ హెల్త్ డైరెక్టర్,డా.జి.యస్.ఆర్.చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, మహమ్మారీ కరోనాను ఎంతో ధైర్య,సాహసాలతో ఆనాటి సవాలులను ఎదుర్కొని, ప్రజలందరికి ధైర్యం చెప్పి,సేవ చేసిన మరియు నిత్యం ప్రజలందరికిఅందుబాటులో ఉంటు కరోనానురూపు మాపిన, డా.జి.యస్.ఆర్.చారిటబుల్ ట్రస్ట్ ద్వారా వేల మందికి ఉచిత వైద్యం,విద్యా,ఉద్యోగ అవకాశాలు,అనేక సేవా కార్యక్రమాలు పేద ప్రజలకు అందించినడా.గడల.శ్రీనివాసరావు నిలి హైదరాబాద్ లో తన నివాసంలో కలిసిశుభాకాంక్షలు,అభినందనలులి తెలిపిన డా.జి.యస్.ఆర్.చారిటబుల్ ట్రస్ట్ కో ఆర్డినేటర్ లిమోదుగు.జోగారావు,ట్రస్ట్ సభ్యులు ఇస్రం.నరసింహారవు.

## రెండవ రోజుకు చేరుకున్న బొడ్డెమ్మ పండుగ



**గజ్వేల్ సెప్టెంబర్ 28(మన వార్త ప్రతినిధి జీ మురళి)**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం అహ్మదిపూర్ గ్రామంలో శనివారం రెండవ రోజు బొడ్డెమ్మ పండుగ జరుపుకున్నారు నేలపైన పేడతో అలికి ముగ్గులు పెట్టి బొడ్డెమ్మ పీటను తెచ్చి ఆ ముగ్గుపై ఉంచి ప్రతిరోజు పిడికెడు బియ్యాన్ని తెచ్చి కలశంలో పోసి తెచ్చిన పసుపు కుంకుమలను వేసి పూలతో బొడ్డెమ్మను అలంకరించి పిల్లలందరూ చుట్టూ చేరి ఆడుతూ పాడుతూ కోలాటాలు వేస్తూ భక్తి శ్రద్ధలతో బొడ్డెమ్మ పేరుతో పిలవబడే గౌరమ్మను భక్తితో పూజించిన మహిళలు చిన్నారులు

# అభివృద్ధిలో కొత్తగూడెం నియోజకవర్గం ఆదర్శం ఎమ్మెల్యే కూనంనేని



**-కొత్తగూడెం.మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటుకు ప్రక్రియ మొదలైంది 450 కోట్లతో రింగురోడ్డు నిర్మాణానికి అనుమతులు....**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 28( మన వార్తా ప్రతినిధి )**

బస్తి రహదారుల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించాం బైపాస్-హెడ్డాఫీసు రోడ్డు నిర్మాణంతో ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటుకు ప్రక్రియ మొదలైందిరూ.450కోట్లతో రింగురోడ్డు నిర్మాణానికి అనుమతులు లభించాయిగడపగడపకు ప్రభుత్వ సంక్షేమపథకాలు చేరుస్తాఅభివృద్ధిలో కొత్తగూడెం నియోజకవర్గంఆదర్శం కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేనిరూ.4.50కోట్ల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపనకొత్తగూడెం : కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలో బస్తి రహదారుల నిర్మాణంపై ప్రత్యేక ద్రుష్టి సారించి ప్రజల రహదారి కష్టాలను తీర్చేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు పునరుద్ఘాటించారు. పట్టణంలోని 3, 4, 23, 32, 33, 34వార్డుల్లో రూ.4.50కోట్ల డిఎంఎఫ్ నిధులతో చేపట్టనున్న సిసి, బిటి రోడ్లు, పార్కుల అభివృద్ధి పనులకు శనివారం కూనంనేని శంకుస్థాపన చేశారు. సింగరేణి హెడ్డాఫీసు, మహిళా కళాశాల సెంటర్ నుంచి పాత కొత్తగూడెం మీదుగా బైపాస్ రోడ్డు వరకు రూ.2 కోట్ల వ్యయంతో నిర్మించనున్న బిటి రోడ్డు నిర్మాణపనులు పాతకొత్తగూడెంలో శంకుస్థాపన చేసిన అనంతరం అయన మాట్లాడారు. మహిళా కళాశాల నుంచి బైపాస్ వరకు నిర్మించే బిటి రోడ్డుతో పట్టణంలో ట్రాఫిక్ సమస్యకు ఒకింత పరిస్కారం లభిస్తుందని అన్నారు. రూ.9.20కోట్లతో పట్టణంలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని తెలిపారు. కొత్తగూడెం, పాల్వంచ పట్టణాల ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిస్కారంకోసం రూ.450 కోట్లతో రింగు రోడ్డు నిర్మాణానికి అనుమతులు లభించాయని, అదేవిధంగా పాల్వంచ, కొత్తగూడెం పట్టణాలు, పరిసర ప్రాంతాలను కలుపుతూ మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటుకోసం ప్రభుత్వంపై వత్తిడి తెచ్చిన ఫలితంగా అధికార యంత్రాంగం అందుకు సంబందించిన ప్రక్రియ ప్రారంభించిందని తెలిపారు. వరంగల్, ఖమ్మం, హైదరాబాద్ తరహాలో కొత్తగూడెం, పాల్వంచ పట్టణాలను మహానగరాలుగా తీర్చి దిద్దెదుకు, ఆదర్శవంతమైన నియోజకవర్గంగా కొత్తగూడెం నియోజకవర్గాన్ని నిలిపేందుకు కృషి జరుగుతోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతిగడపకు చేర్చడమే లక్ష్యంగా నిరంతరం శ్రమిస్తున్నామన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, చైర్ పర్సన్ కాపు సీతామాలక్ష్మి, కమిషనర్ శశాంజన్ స్వామి, తాసిల్దార్ పుల్లయ్య, ఆర్ అండ్ బి డి ఈ రవికుమార్, కౌన్సిలర్లు కంచర్ల జమలయ్య, భూక్యా శ్రీనివాస్, బోయిన విజయ్, ధర్మరాజు, బండి నరసింహా, సుజాత విజయ్, పరమేష్ యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మణ్, సత్యభామ, మమత, కాసుల ఉమారాణి, దుర్గాప్రసాద్, సీపీఐ నాయకులు వాసిరెడ్డి మురళి, నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు, మాచర్ల శ్రీనివాస్, పిడుగు శ్రీను, యూసుఫ్, దుర్గ, పురుషోత్తం, అజిత్, రామారావు, విజయలక్ష్మి, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు వైద్య పరీక్షలు...



**శంకరపట్నం,సెప్టెంబర్ 28(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

వరల్డ్ హార్ట్ డే పురస్కరించుకొని శంకరపట్నం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెల్త్ క్యాంప్ నిర్వహించారు.పారిశుద్ధ్య కార్మికులతో పాటు మొత్తం 95మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్మికులు వ్యక్తిగత పరిశుభ్రత తప్పక పాటించాలని, మారుతున్న జీవనశైలి ఆహారపు అలవాట్ల గురించి మండల వైద్యాధికారి గొట్టే శ్రావణ్ కుమార్ వివరించారు.ఆరోగ్య సమస్యలు ఉన్నవారి రక్త నమూనాలను సేకరించి పరీక్షల నిమిత్తం ల్యాబ్ కు పంపించారు.ఈ కార్యక్రమంలో మండల సూపరిండెంట్ రాఘవేంద్ర రెడ్డి, హెల్త్ అసిస్టెంట్ సర్వోత్తమ్ రెడ్డి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ భాస్కర్, డాక్టర్లు సురేష్,శ్వేత,సన, శ్రావణి,మనోచిత్ర తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీ ఎన్నిక..




**శంకరపట్నం సెప్టెంబర్ 28 (మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం శంకరపట్నం నూతన కమిటీని నేడు ఎన్నుకోనున్నట్లు మానకొండూర్ నియోజకవర్గం ఇన్చార్జి దేవునూరి కిష్టయ్య తెలిపారు.మండల కేంద్రంలో శనివారం విలేకరులతో మాట్లాడుతూ ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ,జిల్లా నాయకత్వం ఆదేశాల మేరకు శంకరపట్నం మండల నూతన కమిటీ ఎన్నిక మండలంలోని మొలంగూర్ పరిధిలోని శ్రీ లక్ష్మిప్రసన్న ఫంక్షన్ హాల్లో ఈరోజు ఉదయం 10గంటలకు జరగనున్నట్లు కిష్టయ్య తెలిపారు.ఈ నియామకానికి ఎస్.సి,ఎస్టి, బి.సి,మైనారిటీ,అంబేద్కర్ వాదులు,అధిక సంఖ్యలో హాజరై ఈ నియామకాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ నియామకానికి మండల పరిధిలోని ఎస్సీ ఎస్టి బీసీ మైనారిటీలు అర్హులుగా తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గొట్టె అర్జున్,ప్రధాన కార్యదర్శి దేవునూరి కుమారస్వామి, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా నాయకులు గరిగె ప్రభాకర్,బండారి తిరుపతి, సంఘం సభ్యులు నాంపల్లి తిరుపతి, ఎల్కపెల్లి సుధీర్,గొర్ల కొమరయ్య, ఆడితం కుమారస్వామి ఓదెల దేవరాజ్,రాజు,దేవునూరి రాకేష్,కన్నం సోను అంబేద్కర్ వాదులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి సబ్బని చేయూత



**హుజురాబాద్ , సెప్టెంబర్ 28( మన వార్త ప్రతినిధి):**

హుజురాబాద్ మండలం ధర్మరాజుపల్లి గ్రామానికి చెందిన కోట లక్ష్మణ్ ఇటీవల అనారోగ్య కారణాలతో మృతి చెందారు. విషయం తెలిసిన వెంటనే అంతిమ సంస్కారాలకు ప్రముఖ సామాజికవేత్త సబ్బని వెంకట్ఆర్థిక సహాయం ప్రకటించారు. శనివారం ధర్మరాజు పల్లికి వెళ్లి కోట లక్ష్మణ్ కుటుంబసభ్యులను పరామర్శించి.. వారికి రూ.10 వేలు ఆర్థిక సహాయం చేశారు. లక్ష్మణ్ పిల్లల చదువుల నిమిత్తం వారు చదివే స్కూల్ యాజమాన్యం తో మాట్లాడి ఫీజు రాయితీ చేపించారు. లక్ష్మణ్ మరణంతో మగ దిక్కు లేకుండా పోయిన ఆ కుటుంబ భారం వారి కూతురు పైన పడి స్థానిక పెట్రోల్ పంప్ లో పనిచేస్తున్నదని తెలిసి, ఆమె చేయదలచుకుంటే వేరే చోట ఉద్యోగ అవకాశం ఇప్పిస్తానని మాట ఇచ్చారు.

# అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు



**జమ్మికుంట, సెప్టెంబర్ 28( మన వార్త ప్రతినిధి):**శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం జమ్మికుంటలో గత 18 సంవత్సరాలుగా సంవత్సరానికి 108 లక్ష్మీ గణపతి హెూమాలు నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగా హెూమం మరియు స్వామివారికి విశేషాలంకరణ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. సంవత్సరానికి 108 లక్ష్మీ గణపతి హెూమాలు నిర్వహించడం జమ్మికుంట అయ్యప్ప స్వామి దేవాలయం యొక్క ప్రత్యేకత అని బ్రహ్మశ్రీ గొడవర్తి శ్రీనివాస్ శర్మ తెలియజేశారు. ప్రతి బుధ శనివారాల్లో జరిగే లక్ష్మీ గణపతి హెూమంలో పాల్గొనాలనుకునే భక్తులు దంపతులు ఎలాంటి రుసుము చెల్లించవలసిన అవసరం లేదని సాంప్రదాయ వస్త్రాలతో వచ్చి ఈ కార్యక్రమంలో పాల్గొనవచ్చునని ఆలయ కమిటీ చైర్మన్ జయేందర్ గురుస్వామి తెలియజేశారు అలాగే ఈరోజు జరిగిన హెూమం మరియు స్వామివారి విశేష అలంకరణ కార్యక్రమంలో సిరిమల్ల జయేందర్ గురు స్వామి. ఎదులాపురం అశోక్. రాంపల్లి జయప్రకాష్ సోమశేఖర్ బిస్సాడి రాజు.సతీష్ సంపత్ తదితరులు పాల్గొన్నారు.